విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్తాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 15 నవంబర్ 2024 పేజీలు :6 వెల : 2.00

## తెలంగాణకు భారీ కంపెనీలు రాబోతున్నాయి

# 5800 మందికి జాబ్స్ పక్కా: మంత్రి శ్రీధర్




తెలంగాణ రాజధాని హైదరాబాద్ లైఫ్ సైన్స్?కి హబ్?గా మారిపోయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ సెక్టార్?లో గత 10 నెలల్లో 140 ప్రాజెక్ట్స్ వచ్చాయని..రూ.36000 కోట్ల ఇన్వెస్ట్మెంట్స్ తీసుకొచ్చామని తెలిపారు. దీనివల్ల 51,000ల మందికి ప్రత్యక్ష ఉపాధి, 1.5 లక్షల మందికి పరోక్షణగా ఉపాధి లభించనుందన్నారు. ప్రభుత్వం మారినా పథకాలను కొనసాగిస్తూ.. మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. జీనోమి వ్యాలీ థర్డ్ ఫేజ్?లో భాగంగా రాష్ట్రానికి భారీ కంపెనీలు వస్తున్నాయని.. యూరోపియన్?కి చెందిన క్రికా సంస్థ రూ.2000 కోట్లతో తమ ప్లాంట్?ని ఏర్పాటుచేయబోతుందని తెలిపారు. దీని ద్వారా 2800 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. జీనోమి వ్యాలీలో ఏడాదికి 5 కోట్ల డెంగ్యూ వాక్సిన్?లు ప్రొడ్యూస్ చేయబోతున్నారని వెల్లడించారు. వరల్డ్ లీడింగ్ బొయిటెక్నాలజీ కంపెనీ కూడా తమ సెంటర్?ని హైదరాబాద్?లో ఏర్పాటు చేయబోతుందని.. తద్వారా 3000 వేల మందికి ఉద్యోగావకాశాలు దక్కనున్నాయని తెలిపారు.

# మ్యూజికల్ గార్డెన్ మూతబడి నాలుగేండ్లు!




వరంగల్ నగరంలో ప్రధాన టూరిస్ట్ స్పాట్ గా కళకళలాడిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ మూతబడి ఏండ్లు గడుస్తున్నాయి. స్మార్ట్ సిటీ, కుడా ఆధ్వర్యంలో రూ.కోట్ల నిధులు వెచ్చించి పనులు చేపట్టినా, అవి మాత్రం చివరి దశ దాటడం లేదు. నాలుగేండ్లు దాటినా మ్యూజికల్ గార్డెన్ గేట్లు తెరచుకోవడం లేదు. ఫలితంగా ఓరుగల్లు జనాలు, టూరిస్టులతో గతంలో కళకళలాడిన ఈ పార్కు ఇప్పుడు కనీస సందడి లేక జనాలు మరిచిపోయే స్థితికి చేరింది.ఏడేండ్ల కిందటే శంకుస్థాపన.ఓరుగల్లు ప్రజలకు ఆహ్లాదం పంచడంతోపాటు టూరిస్టులను ఆకర్షించే ఉద్దేశంతో 1995లో దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ను ఏర్పాటు చేశారు. ఒకవైపు ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి ఆలయం, మరోవైపు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ ఉండటంతో గతంలో నిత్యం వేలాది మంది సందర్శకులు ఈ పార్కుకు వచ్చేవారు. జీడబ్ల్యూఎంసీకి పెద్ద మొత్తంలోనే ఆదాయం కూడా సమకూరేది. స్మార్ట్ సిటీలో భాగంగా పార్కును డెవలప్ చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో ప్రణాళికలు రచించారు. ఈ మేరకు రూ.15 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. 2017 నవంబర్ 18న అప్పటి మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మ్యూజికల్ గార్డెన్ డెవలప్ మెంట్ కు శంకుస్థాపన కూడా చేశారు. కానీ, అప్పటి లీడర్లు పెద్దగా పట్టించుకోకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి.ట్రై సిటీకి వచ్చే ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు హనుమకొండలో పబ్లిక్ గార్డెన్, ఏకశిలా పార్కు, జూపార్కు లాంటివి ఉండగా, వరంగల్ లో మాత్రం కాకతీయ మ్యూజికల్ గార్డెనే దిక్కు. మ్యూజికల్ గార్డెన్? డెవలప్ మెంట్ కోసం 2017లోనే శంకుస్థాపన జరగగా, ఆ తర్వాత దాదాపు మూడేండ్ల పాటు పనులు డెడ్ స్లోగా నడిచాయి. అనంతరం 2020లో కరోనా లాక్ డౌన్ నేపథ్యంలో పార్కు గేట్లు క్లోజ్ చేశారు.లాక్ డౌన్ సడలింపుల తర్వాత చుట్టూ కాంపౌండ్ నిర్మించి, లోపల ల్యాండ్ స్కేపింగ్, డక్ పాండ్, రెండు ఫౌంటేన్ వాటర్ ఫాల్స్, బోటింగ్ చెరువు, సన్ సెట్ వ్యూ పాయింట్, వివిధ మొక్కలు, పక్షుల కోసం ప్రత్యేక ఏర్పాట్లతో పనులు చేపట్టారు.కానీ, అప్పటి లీడర్లు, ఆఫీసర్లు సీరియస్?గా తీసుకోకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి. దీంతో అప్పటినుంచి కాకతీయ మ్యూజికల్ గార్డెన్ గేట్లు మూసే ఉంటున్నాయి. ఇటీవల పనులు చివరి దశకు చేరుకోగా, ఫినిషింగ్ వర్క్స్ పెండింగ్ లో ఉన్నట్లు తెలిసింది. ఇకనైనా ఓరుగల్లు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు రూ.కోట్లు వెచ్చించి డెవలప్? చేసిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ను అందుబాటులోకి తీసుకురావాలని నగర ప్రజలతో పాటు సందర్శకులు కోరుతున్నారు.


## శ్రీచైతన్యలో మరో దారుణం..

# ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య




హైదరాబాద్లోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జశ్వంత్ గౌడ్ అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నాడు.హాస్టల్లో రూమ్లో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఉరేసుకున్న జశ్వంత్ గౌడ్ను గమనించిన కళాశాల సిబ్బంది.. నిజాంపేట్లోని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే జశ్వంత్ గౌడ్ మరణించారని వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతిపై విచారణ చేయాలని డిమాండ్:అయితే.. జశ్వంత్ గౌడ్ ఆత్మహత్య చేసుకోవటానికి కారణం మాత్రం తెలియలేదు. జశ్వంత్ గౌడ్ స్వస్థలం కామారెడ్డి జిల్లా. శ్రీచైతన్య కళాశాలలో బైపీసీ ఫస్ట్ ఇయర్ చదువుకుంటున్నాడు. కాలేజీ క్యాంపస్లోని హాస్టల్లోనే ఉంటున్నాడు. జశ్వంత్ గౌడ్ ఉరివేసుకుని మృతి చెందినట్ల కాలేజీ యాజమాన్యం తల్లిదండ్రులకు తెలిపారు. బిడ్డ మరణ వార్త విని తల్లిదండ్రులు ఎంతో దుక్కించారు. మంచిగా చదువుకుని ఉన్నంత ఉద్యోగాలు చేస్తారని.. ఆశపడిన తల్లిదండ్రులకు ఇలా కన్నీరు మిగిలిచ్చి పోయాడు జశ్వంత్ గౌడ్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థి మృతి విచారణ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకోవడం ఇష్టం లేక ఆత్మహత్యకు పాల్పడ్డడా అనే కోణంలో పోలీసుల ఆరా తీసుకున్నారు. పరీక్షలు దగ్గర పడుతున్న వేళ ఇలా జరగటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# పెద్దమ్మ స్టేజీ వద్ద గంజాయిపట్టివేత...



**గంభీరావుపేట,నవంబర్ 14( మన వార్త ప్రతినిధి )**

గంభీరావుపేట జంగిలి సందీప్ గంగాధర గ్రామం కరీంనగర్ జిల్లా, ఎండిరహీం గ్రామం గంగాధర కు చెందిన వ్యక్తుల నుండి గంజాయి పట్టుకున్న గంభీరావుపేట పోలీసు లు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పట్టుకున్న వ్యక్తులనుండి 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి అమ్మడం కానీ, కొనడం కానీ నేరమని, ఇలాంటి చర్యలకు పాటు పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# వేములవాడ లో నేడు డయాల్ యూవర్ డీ ఎం కార్యక్రమం




**-సద్వినియోగం చేసుకోవాలన్న డిపో మేనేజర్ బోనాల శ్రీనివాన్...**

**వేములవాడ , నవంబర్ 14, (మనవార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ నేడు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డి ఎం అనే కార్యక్రమం కలదని, ఎవరైనా ప్రత్యక్షంగా డిపో మేనేజర్ తో మాట్లాడి వారికి డిపో తరఫు నుంచి కావాల్సిన అవకాశాలను అలాగే ఏమైనా మార్పులు చేర్పులు గురించి లేదా, అభివృద్ధి గురించి ఇబ్బందికర పరిస్థితుల గురించి వారి అభిప్రాయాన్ని తెలుపవచ్చునని డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ తెలిపారు.దానికోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959225926.7382851729. పొందుపరుస్తున్నామని తెలిపారు. వేములవాడ ప్రజలు మరియు పరిసరాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## వేములవాడ రాజన్న ఆలయానికి మహర్దశ



వేములవాడ ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ రాజన్న ఆలయానికి మహర్దశ పట్టనుంది.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నట్లుగా మంత్రి ప్రకటించారు. సచివాలయంలో దేవాదాయ శాఖ పేషీ కాన్ఫరెన్స్ హాలులో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కవ్వపల్లి సత్యనారాయణ, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమీషనర్ హనుమంతు, వేములవాడ ఈవో వినోద్తో కలిసి మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై, మాస్టర్ ప్లాన్ అమలుపై సమగ్రంగా చర్చించారు. సమీక్షా సమావేశం అనంతరం మాట్లాడిన మంత్రి కొండా సురేఖ.. వేములవాడ ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించనున్నట్టు పేర్కొన్నారు. వేములవాడలో మాస్టర్ ప్లాన్ అమలు చేసి.. సరికొత్త శోభను తీసుకొచ్చేందుకు కృషి చేయనున్నట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## మార్నింగ్ వాక్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హన్మకొండ జిల్లాబీ వరకాల, నవంబర్14(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** సంపాధన కంటే ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ఆర్థికాభివృద్ధికి మూలం అని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు.ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదప డుతుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి ఒక్కరు వ్యాయమం,యోగా చేయడం ఆరోగ్యనియమాలు పాటించడం వల్ల ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని అన్నారు.

## చిల్డ్రన్స్ డే స్పెషల్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేషధారణతో చిన్నారి



**జగిత్యాల ,నవంబర్ 14 (మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో చిన్నారి వేదన్ష్ చిల్డ్రన్స్ డే వేడుకలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేషధారణ ప్రదర్శన ఉండగా గురువారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో వేదన్ష్ కలిసి తన వేషధారణ గురించి వివరించారు.వేదన్ష్ తల్లిదండ్రులు మంజుల రఘువీర్ గౌడ్.తన యొక్క వేషధారణను చూసి చాలా సంబరపడుతూ వేదాంష్ ను ప్రసంశించారు.అలాగే జగిత్యాల జిల్లా చిన్నారులందరికీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## ధారూర్ జాతరకు ప్రత్యేక బస్సులు...



**జహీరాబాద్, నవంబర్ 14 (మన వార్త)**: ధారూర్ జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసి జహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ తెలిపారు. జాతరకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరిన పాస్టర్ల విజ్ఞప్తి మేరకు ఈ నెల 15 నుండి 17 వరకు జహీరాబాద్ నుండి ధారూర్ కు ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. వికారాబాద్ జిల్లా ధారూర్ లో ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో మెథడిస్ట్ ప్రార్థన కూడికలు (జాతర ) నిర్వహిస్తారు. జహీరాబాద్ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ధారూర్ జాతర భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆర్టీసి మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో రెవరెండ్ పాస్టర్ ఇశ్రాయేల్, రెవరెండ్ పాస్టర్ సామ్యూల్, రెవరెండ్ పాస్టర్ రవి, రెవరెండ్ పాస్టర్ అరుణ్ కుమార్, రెవరెండ్ పాస్టర్ విజయ్ చందర్ తదితరులు ఉన్నారు.

## అన్నదానం నిర్వహించిన జనతా గ్యారేజ్



**జహీరాబాద్, నవంబర్ 14 (మన వార్త)**: కాలి నడకన ధారూర్ జాతరకు వెలుతున్న భక్తులకు జనతా గ్యారేజ్ జహీరాబాద్ టీం సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 102 వ ధారూర్ జాతరకు పాదయాత్రగా వెళు న్న భక్తులకు జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం మనియార్ పల్లి గ్రామ సమీపంలో ధారూర్ జాతరకు వెలుతున్న భక్తులకు భోజనంతో పాటు పండ్లు, తాగు నీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనతా గ్యారేజ్ జహీరాబాద్ టీం సభ్యులు బండి మోహన్, ఎర్రోళ్ల శివప్ప, ఉగ్గెల్లి మధు, సంతోష్, మాజీ సర్పంచు రవికిరణ్, వెంకటరామిరెడ్డి, నాయకులు నవీన్, ప్రసాద్, కుమార్, ఏసు, సంజు తదితరులు పాల్గొన్నారు.

## సియం సహాయ నిధి చేక్కులు పంపిణీ



**జహీరాబాద్, నవంబర్ 14 (మన వార్త)**: జహిరాబాద్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల బాధితులకు మాజీ మంత్రి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ సహకారంతో మంజూరు అయిన చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో భాదితులుకు ఆయా మండాలాల పార్టీ అద్యక్షులు అందచేసారు. ముఖ్యమంత్రి కృషితో అవసరమైన సమయంలో అనేక కుటుంబాలకు ఆసరాగా సియం సహాయ నిధి నిలిస్తున్నదని మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నర్సింహులు, రేహనబేగం, వందన మాణిక్, జగదీశ్వరీ, దేవయ్య, రమాదేవి లకు మూడు లక్షల మూఫ్పై వేల రూపాయల (3,30,000) విలువ గల చేక్కలను అందించారు. ఈ సందర్భంగా తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్, రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి ఉపాధ్యాయులు



**జగిత్యాల, నవంబర్ 14 (మనవార్త ప్రతినిధి సాకేత)** జిల్లా పరిషత్ నూతన ఉన్నత పాఠశాల మెటుపల్లి లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా ఆచార్యులు ఎంత సన్నద్ధమై పాఠశాలను భోదిస్తారో అర్థం చేసుకోగలిగామని తెలిపారు. ఇలాంటి ఉపాధ్యాయులు గా ఉండడం చాలా గర్వంగా ఉంది అని అన్నారు. మంచి విద్యాభొదన చేసిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి. భూమేశ్వర్ బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నంబి రాజేందర్ శర్మ. విజయ్ కుమార్. శేషశయన. శ్రీధర స్వామి. సుధాకర్. మనోజ్ కుమార్. పిడి చక్రధరరావు పాల్గొన్నారు.

## పెళ్లి బరాత్ లో ఆనందంగా డాన్స్ చేస్తూ గుండెపోటు తో యువకుడి మృతి



**జగిత్యాల ,నవంబర్ 14 (మనవార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మొత్కరావుపేట గ్రామంలో ఈ విషాద సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కుమ్మరపేట్ గ్రామానికి చెందిన సంజీవ్ అనే యువకుడు 23 సంవత్సరాల వయస్సు. చాలా చురుకైన వ్యక్తి బాగా చదువుకొని బంధువుల వివాహం 13వ తారీకు ఉండడం వల్ల రెండు రోజులు అందరి బంధువులతో ఆనందంగా గడిపి పెళ్లి బరాత్ లో అందరితో కలిసి డాన్స్ చేస్తూ మధ్యలోని కుప్పకూలిపోయాడు. వెంటనే వైద్యులను సంప్రదించగా కార్డియాక్ అరెస్ట్ అని అప్పటికే ప్రాణం పోయిందని నిర్ధారించారు.ఇప్పటివరకు ఆనందంగా గంతులు వేస్తూ అందరి మధ్య చిరునవ్వుతో తిరిగిన తన కొడుకు నిర్జీవమై పడి ఉన్న సన్నివేశాన్ని చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు.ఈ ఘటనతో పెళ్లి ఆనందంతో మునిగిపోవాల్సిన బంధువులు, స్నేహితులు శోకసంద్రమై కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హన్మకొండ జిల్లాబీ నడికుడ, నవంబర్14(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** నడికూడా మండలం నార్లాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మ్యాచర్ ఉండాలి అని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లుల్లో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు.

## వాంబే గృహాలలో అక్రమంగా ఇండ్లను అమ్ముతున్నారు..



**-ప్రభుత్వం సరఫరా చేసే నీటిని అమ్ముకుంటున్నారు.**

**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 14 మన వార్త ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ కౌకూర్ భరత్ నగర్ లో అధికారులు చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు స్వలాభం కోసం అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి అండగా ఎవరున్నారు.ప్రభుత్వం సరఫరా చేసే నీటిని అమ్ముకుంటున్నా పట్టించుకోని అధికారులు వాంబే గృహాలలో అక్రమంగా ఇండ్లను అమ్ముకునే వారు ఆపితే అభివృద్ధి ఆగదు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిని తరిమి కొట్టిన స్థానికులు.కౌకురులోని భరత్ న బస్తీలో 68 లక్షల వ్యయంతో వేయనున్న సి.సి.రోడ్డు పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డు పనులను నిలిపివేయాలని కొంతమందికి మద్యం తాగించి, డబ్బుల ఆశచూపి పనులను మొదలుపెట్టకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆగ్రహించిన భరత్ నగర్ వాసులు వారిని తరిమికొట్టి ఎమ్మెల్యేతో పనులకు శంకుస్థాపన చేయించుకున్నాను.

## అంగన్వాడీ కేంద్రంకు కుర్చీలు ఆట వస్తువుల బహుకరణ



**-జూలకంటి చిన్న అప్పారావు వారి కుటుంబ సభ్యులు..**

**హుజూర్ నగర్ నవంబర్ 14 (మనవార్త)** హుజూర్ నగర్ పట్టణంలో అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అంగన్వాడి కేంద్రం 5 నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సోమమ్మ పర్యవేక్షణలో టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా హుజూర్ నగర్ ప్రముఖ వ్యాపారవేత్త జూలకంటి చిన్న అప్పారావు సతీమణి కీర్తిశేషులు జూలకంటి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు జూలకంటి ఉపేందర్ మమతా దంపతులు గర్భిణీ స్త్రీలు కూర్చొని భోజనం చేయుట కొరకు 5000 రూపాయల విలువ చేసే 10 కుర్చీలు మరియు 2000 రూపాయల విలువ చేసే పిల్లల ఆట వస్తువులు పంపిణీ చేసి పిల్లలకు మిఠాయిలు పంచినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక కార్యకర్త ఆకుల రాము కనకదుర్గ సేవాసమాజం పెద్దలు బాచిమంచి కొండయ్య హాజరైనారు. చిన్నపిల్లల గర్భిణీల బాలింతల అవసరాలు గుర్తించి ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం నకు తోడ్పాటు అందించిన దాతలను అభినందిస్తూ సన్మానించినారు ఈ కార్యక్రమంలో ఆయా ఉమా గర్భిణీలు బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.


## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల ప్రస్థానం సభ్యత పునర్ధరణ నమోదు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



**-ఎస్కే షాబీర్ పాషా..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్( 14 మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల ప్రస్థానం పూర్తయిన సందర్భంగా.. సభ్యత్వ పునర్దన ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా ద్వారా సభ్యత్వాన్ని పునర్ధరణ పొందుతున్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్( ఐ ఏ ఎల్ )నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య శ్రీనివాస్, వన్నందాసు గడ్డ శాఖ సభ్యులు ,పదో వార్డు శాఖ సభ్యులు బానోతు చందర్, ఎస్కే జలీల్, బానోత్ శ్రీనివాస్ నాయక్ , రామ్ రాకేష్, అస్లాం తదితరులు ఉన్నారు.

## నిజాంపేట్ శ్రీ చైతన్యలో విద్యార్థి సూసైడ్...



**నిజాంపేట్ ,నవంబర్ 14 (మన వార్త ప్రతినిధి రాజు)** అమ్మ నాన్న నన్ను క్షమించండి,నా చావుకు కొందరు బాధ్యులు, నాతో కావట్లేదు, నా చావు తర్వాత మీకు సమస్యలు తీరాలి.. ఇలా హృదయ" విధారకంగా ఓ స్టూడెంట్ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కళాశాల సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో గల శ్రీ చైతన్య బాయ్స్ క్యాంపస్ కళాశాలలో కామారెడ్డి జిల్లాకు చెందిన రాజు, రాధికల కుమారుడు జస్వంత్ గౌడ్ (17)ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.చదువులో బ్రిలియంట్ గా ఉండే జస్వంత్ గౌడ్ మూడవ అంతస్తులో తాను నిద్రిస్తున్న హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరేసుకుని గురువారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు కేకలు వేస్తూ హాస్టల్ వార్డెన్ కు తెలపడంతో పోలీసులకు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించి స్టూడెంట్ ను చికిత్స కోసం నిజాంపేట్ రోడ్డులోని హోలీస్టిక్ హాస్పిటల్ ను తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు పోస్ట్ మార్టం నిమిత్తం స్టూడెంట్ జస్వంత్ గౌడ్ మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. విద్యార్థి పేరెంట్స్ కళాశాలకు వస్తే మృతికి గల పూర్తి కారణాలు తెలిసే అవకాశం ఉంది. బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కర్కపట్ల గ్రామస్తులు సమన్వయం పాటించాలి



– ఏ సీ పీ పురుషోత్తం రెడ్డి

**గజ్వేల్ నవంబర్ 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద కర్కపట్ల గ్రామ మత్తడి మైసమ్మ దేవాలయం స్థలం వివాదం గురించి గ్రామస్తులు జోడాస్ కంపెనీ అధికారులు రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, అఖిలపక్షం నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ కర్కపట్ల గ్రామ ముత్తడి మైసమ్మ దేవాలయం స్థలం సున్నితమైన అంశం అని, త్వరలో సమస్యకు పరిష్కారం వస్తుందని, గ్రామస్థులు సమన్వయం పాటించాలని సూచించారు,అనంతరం బీజేపీ సీనియర్ నాయకుడు దారం గురువా రెడ్డి, కర్కపట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కర్కపట్ల మత్తడి మైసమ్మ దేవాలయం స్థలాన్ని యధావిధిగా కేటాయించాలని కంపెనీ యాజమాన్యానికి విన్నవించడం జరిగిందని తెలిపారు.

# రేపు 16 న మాలల ఆత్మీయ సమ్మేళనం



**జహీరాబాద్, నవంబర్ 14 (మన వార్త):** ఈ నెల 16 న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే మలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాష్ పిలుపునిచ్చారు. మాల సమాజం ప్రతి ఒక్కరు కదిలి రావాలని కోరారు. శనివారం సంగారెడ్డి లో గల పిఎస్ఆర్ గార్డెన్ లో జరిగే కార్యక్రమానికి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్థులు సెలవు పెట్టి రావాలని జహీరాబాద్ అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. మాల బల ప్రదర్శన చేసి జాతి ఉనికిని చాటాలని కోరారు. సమావేశానికి మాల సామాజిక వర్గం ఎమ్మెల్యేలు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు కార్మికులు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బాలయ్య, నరసింహులు రామతీర్థం, రజనీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన మిత్రునికి ఆర్థిక సహాయం



**లక్షెట్టిపేట:( మన వార్త రిపోర్టర్ మధు చారి)**

లక్షెట్టిపేట మండలంలోని దౌడేపల్లి గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ ప్రమాదానికి గురై కాలుకి శస్త్ర చికిత్స చేసుకోవడంతో, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులలో ఉన్నడని తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు మిత్రునికి అండగా నిలిచారు. ప్రతి ఒక్క స్నేహితుని ఆనందంలోనే కాదు ఆపదలోనూ మేమున్నామని స్నేహితులంతా ఒక్కటై తోడుగా ఉన్నారు. మిత్రులంతా కలిసి ఆర్థికంగా సహాయం చేయడం ద్వారా స్నేహానికి విలువ వస్తుంది. మిత్ర బృందం తరపున రూ. 20500 ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర వస్తువులు వెంకటేష్ కి అందించారు. ఈ కార్యక్రమంలో 2002 పదవ తరగతి బ్యాచ్ మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

# సమయం తక్కువ ఆదాయం ఎక్కువ అతి సన్నని రకం చిట్టి పొట్టి



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**

లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో వేముల రాజగూరవయ్య రైతు పొలంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకం పై క్షేత్ర ప్రదర్శన చేయడం జరిగింది.. దీనినీ రైతులు పెద్ద ఎత్తున వచ్చి సందర్శించి మంచి మేలు అయినా సన్న రకం అని తెలుపటం జరిగింది.. చిట్టి పొట్టి సన్న రకం . ఈ రకం ఎత్తు తక్కువ పెరగటం వల్ల రోగాలను తట్టుకొని ,గాలి మరియు వానలకి పడి పోకుండా ఉండటం వల్ల అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, టి ఎస్ ఎం రాజశేఖర్ , ఫీల్డ్ స్టాఫ్ రాజేష్ ,శివకుమార్ మరియు డిస్ట్రిబ్యూటర్ శ్రీ వాణీ ఫెర్టిలైజర్స్ ,మంచిర్యాల ఆర్ శ్రీధర్ మరియు సబ్ డీలర్ సాయిరాం ఫర్టిలైజర్ సిహెచ్. చెంద్రమౌళి మరియు అధిక సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం...



**లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**

బాలల దినోత్సవం సందర్భంగా జన్నారం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంధన్ పల్లి యందు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రదానో పాద్యాయులు బి .రాజేందర్ , టీ షర్ట్స్ లాంచ్ చేశారు. 2కె రన్ ప్రాంభించారు. నెహూరు గారిఫోటో కు పూల మాల వేశారు . విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన , ఉపన్యాసపోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమం లో పిడి శివనూరి తిరుపతి , ఉపాధ్యాయులు జడి రాజన్న , శ్రీకాంట శర్మ , లక్మాన్, అంజన్న, లక్మి నారాయణ, పార్వతి, మాధవి కొండు, పృద్విని , వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవంఠి



**మనవార్త రాయికల్ నవంబర్ 14**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వయం పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయు లై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. క్రమశిక్షణ నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకునే విధానం గూర్చి తెలిపారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురి ని అలరించాయి.విద్యార్థులు పాటలు నృత్య ప్రదర్శన ద్వారా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటిచెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్య నేర్చుకుంటూ విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం బాగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. రాజేశం, పి.రాజ శేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ పి.రమేశ్,ఎ.పద్మ,ఎ.రజిత,అర్షియాఫర్హీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ బూరుగుపల్లి లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**గజ్వేల్ నవంబర్ 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బూరుగుపల్లి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన కలిగించడానికి గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ పూర్వ అధ్యక్షులు, పాఠశాల ఉపాధ్యాయులు వి. సత్యనారాయణ గారు పాఠశాలలోని విద్యార్థులందరికీ జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా వి. సత్యనారాయణ గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు ఆరోగ్యం పై పలు వైద్య రంగ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పర్యావరణం, చెట్ల పెంపకం ప్రాధాన్యతను వివరించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలియచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి గారు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, టి.శ్రీనివాస్ రెడ్డి. అర్జున్, రఫిక్, కవిత, ప్రసన్న లక్ష్మీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఐసిడిఎస్



–కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ టీచర్ కళావతి..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 14 ( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూదేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం, 14 నవంబర్‌ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం.దాంతో ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడు. పిల్లలు పూర్తిగా వికసించటానికి సంరక్షణ, పోషణ అవసరమయ్యే మొగ్గల వంటివారని ఆయన తరచుగా చెబుతూ ఉండేవాడు. బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహాన్ని జరుపుకునే రోజు. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రత గురించి ఆలోచించడానికి సమయం దొరికిన సందర్భం. ఈ రోజు పండిట్ నెహ్రూ గొప్ప కృషికి గుర్తు చేసుకోవడానికి, నివాళులర్పించే రోజు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు, భారతదేశాన్ని పునర్నిర్మించడంలో, ప్రజాస్వామ్యాన్ని స్థాపించడంలో ఇంకా బలోపేతం చేయడంలో పండిట్ నెహ్రూ పోషించిన పాత్రను భారతదేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది. బాలల హక్కులు, వారి సంక్షేమం, వారి సంతోషం గురించి సమాజానికి అవగాహన కల్పించడమే బాలల దినోత్సవం ఉద్దేశం.బాలల దినోత్సవానికి భారతదేశంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. పండిత జవహర్ లాల్ నెహ్రూ పిల్లలను దేశ భవిష్యత్తుగా భావించి, వారికి గౌరవం ఇవ్వడం మరియు వారి అభిరుచులు, కలల పట్ల శ్రద్ధ చూపించడంలో నమ్మకం కలిగేవారు.అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడంప్రారంభించారు. ఈ దినోత్సవం ద్వారా పిల్లల పట్ల సమాజం జాగృతమవడం, వారి హక్కులు, అవసరాలపై దృష్టి పెట్టడం జరుగుతుంది.పిల్లలకు సరైన మార్గదర్శకత్వం, ప్రేమ, పాఠశాల విద్యను అందించడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఈ రోజుకు విశేషమైన ప్రాముఖ్యత ఉంటుంది అని అన్నారు.

# ఉన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం



**మనవార్త రాయికల్ నవంబర్ 14**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వయం పాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయు లై తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. క్రమశిక్షణ నైపుణ్యంతో కూడిన విద్య నేర్చుకునే విధానం గూర్చి తెలిపారు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురి ని అలరించాయి.విద్యార్థులు పాటలు నృత్య ప్రదర్శన ద్వారా ఉపాధ్యాయుల గొప్పతనాన్ని చాటిచెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన విద్య నేర్చుకుంటూ విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలని కోరారు. అనంతరం బాగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. రాజేశం, పి.రాజ శేఖర్, చెరుకు మహేశ్వర శర్మ, కె.ప్రశాంత్ పి.రమేశ్,ఎ.పద్మ,ఎ.రజిత, అర్షియాఫర్హీన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం:నవంబర్ 14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నెహ్రు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బ్రిటిష్ చేతుల్లో ఉన్న భారతదేశాన్ని స్వతంత్రం కోసం పోరాడాడని పేర్కొన్నారు.జవహర్ లాల్ నెహ్రూ,మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇతర నేతలు పోరాట ఫలితంగానే మనం ఇప్పుడు శాంతితో జీవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట ఎం జె పి బాలికల పాఠశాలలో బాలల దినోత్సవం



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి )**

లక్షెట్టిపేట బాలల దినోత్సవం పురస్కరించుకొని ఎం జె పి బాలికల పాఠశాలలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో వందనం చేశారు పిల్లలు నెహ్రూ, తెలంగాణ తల్లి, తెలుగు తల్లి, సరోజినీ నాయుడు ,ఝాన్సీ రాణి, సావిత్రి పూలే, వేషధారులతో ఆకట్టుకున్నారు 9వ తరగతి విద్యార్థులు వివిధ తరగతులకు పాఠాలు బోధించారు అనంతరం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు మరియు బాలికలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవం



**శంకరపట్నం,నవంబర్ 14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు బోధించారు. మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓ విద్యార్థి పీఈటి గా క్రీడలు నిర్వహించారు. హైడ్రోజన్,ఆక్సిజన్ తయారీపై మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని గూళ్ల శ్రీనిధి చేసిన ప్రయోగం విద్యార్థులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో నాలుగు రోజులపాటు కటింగ్ షాపులు బంద్



**-న్యాయం జరగాలని కులస్తుల ఆవేదన..**

**వేములవాడ, నవంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో నాలుగవ రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. నాయి బ్రాహ్మణ ,అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, గంగరాజు.కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగడిపెల్లి .శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ వెల్ది రాజు తదితరులున్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం




**శాయంపేట (మన వార్త నవంబర్ 14)** మండలంలోని మాందారి పేట గ్రామానికి చెందిన చందనాల సుధాకర్ అనారోగ్యంతో మృతిచెందగా అతని కుమారుడైన చందనాల బుచ్చిబాబుతో చదువుకున్న మిత్రులు ఎస్ ఎస్ సి 2000 -2001 బ్యాచ్ చెందిన మిత్రులు అతని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కోట కిషన్, గోరంట్ల శ్రావణ్, కార్తీక్ ,బుచ్చిబాబు, రాజు, రంగుమోహన్, బాసాని రమేష్, సునీల్, రాజేందర్ ,పులి చేరు నరేందర్, తిరుపతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట నవంబర్: 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూపల్లి రాఘవరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసే పంచవర్ష ప్రణాళికలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి లో కీలకపాత్ర నెహ్రూ వహించాలని,ఆయన జయంతిని బాలల దినోత్సవం నిర్వహిస్తామన్నారు. శాంతియుత పాలన అందించడంలో నెహ్రూ ముందున్నారని,నేటి యువతకు ఆయన ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం అధికార ప్రతినిధి పశువుల వెంకటి. మానకొండూర్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్.టౌన్ అధ్యక్షులు మామిడి నరేష్.జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బడుగు లింగం.మాజీ ఎంపీటీసీ బట్టి చంద్రమౌళి.జమాల్ నరేష్.రాకేష్.ఐలయ్య.సోషల్ మీడియా కోఆర్డినేటర్.బి శ్రీను.కాంగ్రెస్ సీనియర్ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసిసభ్యులు నాగాసీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 14 (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం లోని గరీబ్ పేట గ్రామమందు చెన్నబోయిన.రవి -నాగమణి దంపతుల కుమారుడు రాధాకృష్ణ వెడ్స్ లావణ్య వివాహ వేడుకు హాజరయి నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగా.సీతారాములు వీరితోపాటుగా గరీబ్ పేట మాజీ ఎంపీటీసీకసనబోయిన భద్రం, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండికరీంపాషా, కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన. లక్ష్మణ్, బొబ్బాల. వెంకట్ యాదవ్, సోషల్ మీడియా భద్రం,మైనారిటీ నాయకులు గోరేబాయ్, హాయ్ ఎన్ టి యు సినాయకులు రామకృష్ణ,సాయి మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం



**హసన్ పర్తి నవంబర్ 14(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**
హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో జాతీయ బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ రోజుల్లో పిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తూ అనేక చెడు వ్యసనాలకు గురవుతున్నారని సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో అనేక పర్యావరణహిత కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తమ పాఠశాలలో ఘనంగా నవంబర్ 14 బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, గతంలో ప్రభుత్వం నిర్వహించిన సృజనోత్సవ కార్యక్రమాల్లో మన పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు సాధించారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు, సహ పాఠ్య అంశములు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని ముఖ్యఅతిథి చెప్పినట్లుగా సెల్ ఫోన్ లకు, టీవీలకు దూరంగా ఉండి చదువు పై దృష్టి పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరము విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్, ఈ ప్రవీణ్, అచ్యుత్, వెంకటేశ్వర్లు, రాధాకుమారి, సబిహా, వై అరుణ, పి సుధారాణి, సిహెచ్ సంధ్యారాణి, సిహెచ్ సుచిత్ర, ఎస్ సంధ్య, గీత, ప్రవళిక, భవాని, దేవిక, లావణ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయాన్ని అత్యంత ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలి..



**-వేములవాడ ఆలయ మాస్టర్ ప్లాన్ను సమీక్షించిన తెలంగాణ దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ..**

**వేములవాడ, నవంబర్ 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించే మరియు అభివృద్ధి చేసే ప్రయత్నంలో, తెలంగాణ దేవాదాయ, అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి. హైదరాబాద్లోని సచివాలయంలో కొండా సురేఖ నేతృత్వంలో గురువారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ తదితరులు పాల్గొన్నారు. రాబోయే 100 సంవత్సరాల పాటు ఆలయ సముదాయాన్ని దాని పవిత్రత మరియు నిర్మాణాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో పునరుద్ధరణ ప్రాముఖ్యతను మంత్రి కొండా సురేఖ నొక్కిచెప్పారు. సాంప్రదాయ ఆగమ శాస్త్రాల అభివృద్ధికి మరియు కట్టుబడి ఉండటానికి మధ్య సమతుల్యతను సాధించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. వివిధ మౌలిక సదుపాయాల మెరుగుదలలపై దృష్టి సారించి వివరణాత్మక మాస్టర్ప్లాన్ను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సులభతరమైన ట్రాఫిక్ ప్రవాహాన్ని మరియు భక్తులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి ద్విచక్ర వాహనాలు మరియు నాలుగు చక్రాల వాహనాల కోసం పార్కింగ్ ప్రాంతాలను వేరు చేయడం ప్రధాన చర్యలు.సమావేశంలో భూసేకరణ, సమగ్ర ప్రాజెక్టు ప్లానింగ్పై ఎండోమెంట్ అధికారుల నుంచి సమగ్ర నివేదికను మంత్రి కోరారు.ఈ సెషన్లో వేములవాడ మాస్టర్ ప్లాన్పై లోతైన ప్రదర్శన, ఆలయ మౌలిక సదుపాయాలు మరియు ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో వివిధ ప్రతిపాదిత అభివృద్ధిని వివరిస్తుంది. ఎండోమెంట్ కమిషనర్ హనుమంతు, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు ఎండోమెంట్ కమిషనర్లు కృష్ణవేణి, జ్యోతి, వేములవాడ ఆలయ ఈఓ వినోద్, కంచి కామకోటి పీఠం సలహాదారు గోవింద హరి, స్థపతి ఎన్ నాయగన్, ప్రధాన అర్చకుడు ఉమేష్, ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు. తీర్థయాత్ర అనుభవాన్ని సుసంపన్నం చేసేందుకు అవసరమైన ఆధునీకరణను చేపడుతూనే వేములవాడ ఆలయ ఆధ్యాత్మిక పవిత్రతను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పర్యటనను విజయవంతం చేయాలి



**-ఘనంగా స్వాగతం పలుకుదాం..**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు...**

**కరీంనగర్ నవంబర్ 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
ఈనెల 16వ తేదీ శనివారం రోజున పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ పర్యటనకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. శనివారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ లో ఇందిరా భవన్ లో జరగనున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి పిసిసి అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లాకు మొట్టమొదటిసారి వస్తున్నందున నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. కరీంనగర్ ముఖ ద్వారామైన శనిగరం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతామని, పెద్ద ర్యాలీతో ఇందిరా భవన్ కు చేరుకుంటామని తెలిపారు. ఇందిరా భవన్ లో జరిగే సమావేశంలో కుల గణన కుటుంబ సమగ్ర సర్వే, రాబోయే స్థానిక సంస్థల్లో పార్టీ తరపున తీసుకోవాల్సిన చర్యలపై దేశానిర్దేశం, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యూహారచనపై సమగ్రంగా చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా చేపట్టాల్సిన పకడ్బందీ చర్యలపై పిసిసి అధ్యక్షుడు దేశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

# ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ పుస్తక ఆవిష్కరణ చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 14 (మన వార్తా ప్రతినిధి)**
కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైల్డ్ వైల్ఫేర్ కమిటీ సభ్యుడు న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా రచించిన ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ పుస్తకాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలేక్టర్ బాలల సైకాలజీ పై సాదిక్ పాషా రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విధ్య చందన, జిల్లా సంక్షేమ అధికారి లేనినా స్వర్ణలత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ జీ.భారతరాణి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు యస్.సుమిత్ర దేవి, సేవ్ మున్సిపాలిటీ సేవ్ కొత్తగూడెం కన్వీనర్ మహమ్మద్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో బాలల దినోత్సవం



**ఎల్కతుర్తి నవంబర్ 14( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ స్కూల్ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థులు,పిల్లలు చాచా నెహ్రూ ఎంతో ఇష్టమని, అందుకే ఈరోజు చాచా నెహ్రూ గారి పుట్టినరోజు జరుపుకుంటామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఉండాలని ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మెల్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం మాతృశ్రీ ఆసుపత్రి వైద్యులు చీకోటి సంతోష్ కుమార్



**వేములవాడ నవంబర్ 14 మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ మల్టీస్పెషల్టి ఆస్పత్రిలో నవంబర్ 17వ తేదీ రోజున ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ గురువారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో కన్సల్టెంట్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి అనిష్ ఆధ్వర్యంలో గుండె పరీక్షలు నిర్వహించి, ఏమైనా గుండె సంబంధిత సమస్యలు ఉంటే తీసుకోవలసిన వైద్యం జాగ్రత్తలను తెలియజేస్తారని తెలిపారు.మరియు ఎత్తు,బరువు, బిపి, ఈసీజీ, 2డి ఈకో, డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఇట్టి వైద్య శిబిరంలో మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు ప్రవీణ్ వర్మ హాజరవుతారని ఈ వైద్య శిబిరాన్ని వేములవాడ పట్టణ పరిసరాల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ తెలియజేశారు.

# జవా హార్ లాల్ నెహ్రూ గారి జయంతి




**గంభీరావుపేట నవంబర్ 14 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో భారతదేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ (చాచ నెహ్రూ) గారి జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ను (స్వయం పరిపాలన దినోత్సవము) విద్యానికేతన్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం గంభీరావుపేట లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ లు ఉపాద్యాయ బృందం మరియు ఉపాధ్యాయులు గా వ్యవహరించిన విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ



**శంకరపట్నం:నవంబర్ 14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మెట్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం 71వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా చైర్మన్ పొద్దుటూరి సంజీవరెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు,కార్యదర్శి సదయ్య పాల్గొన్నారు.

# బిఎస్పి కి వూరిబిండి ఓంకార్ రాజీనామా



**హసన్ పర్తి నవంబర్ 14(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:కొన్ని సవత్సరాలుగా బహుజన్ సమాజ్ పార్టీ లో క్రియాశీలకంగా పని చేసిన వూరిబిండి ఓంకార్ యాదవ్ బిఎస్పి పార్టీకి పదవికి రాజీనామా చేశారు.త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఓంకార్ హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది.

## జాబ్ మార్కెట్ లో పోటి తట్టుకోవాలంటే హైటెక్ స్కిల్స్ పై పట్టు సాదించాలి

**-వీసీ ప్రతాప్ రెడ్డి..**



**హనన్ వర్తి నవంబర్14(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: జాబ్ మార్కెట్ లో పోటి తట్టుకోవాలంటే హైటెక్ స్కిల్స్ పై పట్టు సాధించాలని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జియాలజి విభాగ అధిపతి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి సారథ్యంలో జియాలాజీ విభాగంలో గురువారం జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ల్యాబ్, ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ప్రారంభిస్తూ మాట్లాడారు. ప్రపంచంలో వేగవంతంగా మార్పులు వస్తున్న క్రమములో విద్యార్థులు చాల ఓపెన్ మైండ్ కలిగి ఉండాలని అన్నారు. వైఖరిలో మార్పులు రావాలని, చురుకుగా మారుతూ ఉండాలని అన్నారు. అదేవిధంగా బలమైన అలుమ్ని ఉన్న జియాలజి విభాగం విద్యార్థులకు మరిన్ని అవకాశాలు ఇచ్చే విధంగా, విభాగంలో కావలసిన వసుతుల కల్పనలో ముందుకు రావాలని అన్నారు. విభాగంలో మంచి అకాడమిక్ పెర్ఫార్మన్స్ ఉన్నందుకు అబినందించారు.జియాలజి విభాగ విద్యలో నాణ్యత పెరిగిందని అన్నారు. వ్యాపార పరంగా ఆలోచించాలని, అందుకు అనుగుణంగా విద్యార్థులు స్కిల్ సెట్ కలిగి ఉండాలనీ, టూల్స్, టెక్నిక్ లపై మంచి పట్టు ఉండాలనీ అన్నారు. విభాగానికి సహాయకారిగా ఎల్లప్పుడూ ఉంటానని అన్నారు. ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ జియాలజి విభాగం పెద్ద పెద్ద దేశీయ, వీదేశీ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కలిగి ఉండటం చాల లాభదాయకం అన్నారు. విభాగ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జరిగిన అబివృద్ధిని, అకాడమిక్ కార్యక్రమాలను, ప్రాంగణ నియామకాలను, విభాగ అద్వర్యంలో నిర్వహించిన ప్రాజెక్ట్ లను పవర్ పాయింట్ ద్వార ఆచార్య మల్లికార్జున రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. సురేష్ లాల్, డీన్ ఆచార్య జి.హనుమంత్ తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**శాయంపేట (మన వార్త నవంబర్ 14)** శాయంపేట మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నెహ్రూ సేవలన్నీ గుర్తు చేసుకున్నారు. అనంతరం బాలికలకు చిల్డ్రన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు ప్లేట్లు అందజేత



**నవంబర్ 14 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ కస్తూరిబా రెసిడెన్షియల్ పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 220 మంది బాలికలకు స్టీల్ ప్లేట్లను ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రధానోపాధ్యాయులు అనిత ఉపాధ్యాయుల సమక్షంలో బాలికలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారు మాత్రమే చదువుకుంటారని వారికి తమ ట్రస్ట్ ద్వారా సహాయం చేయడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలను ఉపయోగించుకొని విద్యార్థినిలు ఉన్నత స్థాయికి ఎదిగి రానున్న రోజుల్లో వారు కూడా బడుగు బలహీన వర్గాలకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలని సూచించారు. అనంతరం సరదాగా విద్యార్థులతో కాసేపు వారి సాధకబాధకాలను పంచుకున్నారు. తమకు ఏ రకమైనటువంటి ఇబ్బందులు వచ్చిన తీర్చడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఉందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి డైరెక్టర్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు మంగళపల్లి నరసింహ లక్ష్మణాచారి పాండు రామచంద్రయ్య వెంకటేష్ శ్రీకాంత్ శ్రీను రాజు జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



**శంకరపట్నం:నవంబర్ 14 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ.. వైద్యులు,సిబ్బంది రోగులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్ లో 56 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఒక కేసును కరీంనగర్ కు రిఫర్ చేసినట్లు వైద్యాధికారి గొట్టే శ్రావణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూమియో వైద్యురాలు సంధ్యారాణి,ఎం, ఎల్,హెచ్ పి మహేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి, సూపర్వైజర్ సరోజినీ దేవి,ల్యాబ్ టెక్నీషియన్,ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే కార్తీక పౌర్ణమి మహిళలకు సౌభాగ్యం తులసి ఉసిరి కళ్యాణం



కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం తులసి ఉసిరి చెట్లకు కళ్యాణం చేయడం వల్ల సకల సౌభాగ్యాలు చేకూరుతాయని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. సనాతన హిందూ ధర్మం లో తులసి ఉసిరి చెట్లను శ్రీ లక్ష్మి విష్ణుమూర్తి స్వరూపాలుగా భావిస్తారని చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.కార్తీక శుద్ధ ద్వాదశి నుండి కార్తీకపౌర్ణమి వరకు ఏ రోజు వీలైతే ఆ రోజు తులసి ఉసిరి చెట్లకు కళ్యాణం చేస్తారని ఆయన అన్నారు.శ్రీమహావిష్ణువుకు ప్రతిరూపమైన,ప్రీతికరమైన ఉసిరికాయలతో కూడిన కొమ్మను కార్తీకశుద్ధ ద్వాదశిరోజు తులసితో కలిపి పూజించి దీపారాధన చేయడం ఎంతో శ్రేష్ఠం. అందుకే ఆ రోజున తులసీ వివాహం పేరుతో%ా% తులసి, ఉసిరి చెట్టుకు పరిణయం చేస్తారని దీపాలు వెలిగించి, తులసికి, ఉసిరిచెట్టుకు పూజలు చేసి విశేషమైన పుణ్యఫలితాలను పొందుతారని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు దేవతారాధనకు తులసి దళం చాలా శ్రేష్ఠం. శ్రీమహావిష్ణువు ఎంతో ప్రీతికరంమైన పత్రములలో తులసి ఒకటి. నువ్వులలో దాగిన నూనెలాగా, పెరుగులో దాగిన వెన్నలా, ప్రవాహంలో దాగిన నీటిలాగా, ఇంధనంలో దాగిన అగ్నిలాగా శ్రీమహావిష్ణువు తులసి మొక్కలో నిగూఢంగా ఉంటాడని బ్రహ్మోపనిషత్తు తెలుపుతోంది. ఉసిరి ధాత్రి కాయలు సాలగ్రామ స్వరూపమని ఉసిరికాయ పై దీపాన్ని వెలిగించి దానం చేస్తే కార్తీక దామోదర స్వామి అనుగ్రహంతో పుణ్యం లభిస్తుందని పురాణాలు చెపుతున్నాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఉసిరికాయలను పలు వ్యాధుల నివారణకు విరివిగా ఉపయోగిస్తారు త్రిఫలా లలో ఉసిరికాయ ఒకటి.వైద్యపరంగా, ఆరోగ్యదృష్ట్యా తులసి ఆకులు, గింజలు, వేళ్లు, కొమ్మలు ఉపయోగకరమైనవే తులసి దళాలను నీటిలో వేసి తీసుకున్న, నేరుగా తీసుకున్న రుగ్మతలు తొలగి చర్మసౌందర్యం పెరుగును.రకరకాల సాంక్రామిక వ్యాధులను(అంటు వ్యాధులు) తులసితో నివారించవచ్చు. అటు ఆధ్యాత్మికం ఇటు ఆరోగ్యం చేకూర్చడం తులసి ఉసిరి పూజల విశిష్టత అని చెరుకు మహేశ్వర శర్మ పేర్కొన్నారు.రాయికల్ మండలం లోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా గోదావరి నదిలో స్నానాలు తులసి ఉసిరి కళ్యాణం దీపారాధన దీపదానం తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు .

# జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్

**(బూర్గంపాడు /మనవార్త, 14 నవంబర్, 24 )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం వేపలగడ్డ గ్రామానికి చెందిన మెందు భాస్కర్ అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ ఆదివాసి పాస్టర్స్ ఐక్యవేదిక తెలంగాణలో విస్తృత ప్రచారం చేస్తూ ఆదివాసి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నారు. ఈరోజు సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ సెక్రెటరీ కొండ్రు శ్యాంబాబు మరియు రాష్ట్ర కమిటీ అధ్యక్షతన జాతీయ అధ్యక్షులు కురసం నిరీక్షణ రావు ఆదేశానుసారం నాలుగు రాష్ట్రాల జాతీయ ఆదివాసి రాష్ట్ర నాయకులు (తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,ఒడిస్సా, ఛత్తీస్గడ్). రాష్ట్రాలు ఈ యొక్క సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మెండు భాస్కర్ మాట్లాడుతూ క్రైస్తవులంతా ఐక్యత కలిగి ఉండాలనిఅన్నారు. భారతదశంలో ఉన్నా 29 రాష్ట్రాలలో ఆదివాసీ ప్రజలు నివసిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలైన 10 రాష్ట్రాలలో ఉన్నా అమాయక ఆదివాసీ ప్రజలు ఎదురుకుంటున్నా సమస్యలనుగూర్చి మాట్లాడుతూ. ఆదివాసీ క్రైస్తవులపై,సేవకులపై సంఘాలపై జరుగుతున్నాటువంటి దాడులను ఖండిస్తూ, భారత దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్నా దేశముగావిభిన్న మతాలు కలిగి ఉన్నాదేశంలో స్వాతంత్రము వచ్చి 78ఏళ్ల సంవత్సరాలైనప్పటికి క్రైస్తవులపై దాడులు జరుగుతూనే ఉన్నాయిఅని వ్యాఖ్యానించారు. తల్లి జాడ పిల్లలకు తెలియక పిల్లల జాడ తల్లులకు తెలియక, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను చేశారు. భారతదేశమంతటా మత కలహాలు సృష్టించి ఏజెన్సీ భూభాగములో నివసిస్తున్న అమాయక ఆదివాసీ క్రైస్తవులపై జరుగుతున్నా దాడులను త్రివ్రంగా ఖండిస్తూ భారత రాజ్యాంగం నందు పొందుపరచిన మానవునికి ఉన్నా మత స్వాతంత్ర ప్రాధమిక హక్కును ఆర్టికల్ 25, 26, 27, 28 నందు పొందుపరచిన మత స్వేచ్ఛను ఏసుక్రీస్తు ప్రభువును ఆరాధిస్తున్న మాకు రక్షణ కలిపించాలని కేంద్ర ప్రభుత్వనికి మరియు రాష్ట్ర ప్రభుత్వలకు విన్నావిస్తూ, జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెండి భాస్కర్ ఈ సమావేశంలో మాట్లాడడం జరిగింది..

## ఎల్లారెడ్డిపేట్,గంభీరావుపేట మండలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

**-అఖిల్ మహాజన్ ఐపిఎస్...**



**గంభీరావుపేట నవంబర్ 14 మనవార్త ప్రతినిధి**

ఎల్లారెడ్డిపేట్ మండలం వెంకటాపుర్ ,గంభీరావుపేట మండలం సముద్రాలలింగపూర్,గోరంటల గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ.అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## స్వామి వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షునిగా ఈరెల్లి రవీందర్ రెడ్డి



**చిల్కానగర్, నవంబర్ 14, మన వార్త**
చిల్కానగర్ వివేకానంద యువక్ సంఘ్ కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించి నూతన కమిటీనీ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈరెల్లి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఇంద్రాల రమేష్ ను నియమించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నూతన కమిటీ అధ్యక్షుడు ఈరెల్లి రవీందర్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ నీ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు ఈరెల్లి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత వివేకానందుడి ఆశయ మార్గంలో నడవడానికి తనవంతు కృషి చేస్తానాని తెలిపారు. కార్యక్రమం లో వ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్, ఠకుర్ ఉమేష్ సింగ్, కటకం సంజయ్, అడ్వైజర్ ముక్కాల రామకృష్ణ , ముక్కాల హరికృష్ణ,గనోరే రాజు,చిలివెరు సత్య నారాయణ, దండుగులస్వామి, తమ్మల పరమేష్,అలే నరేంద్ర, శరత్ బాబు, లక్ష్మన్, ప్రకాష్, నరేష్, అఖిల్, మహేష్, బోయ రమేశ్, సాయిబాబా పాల్గొనడం జరిగింది.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



**నవంబర్ 14 మన వార్త ప్రతినిధి**
వెల్దండ మండల భారతీయ జనతా పార్టీ సంస్థ గత ఎన్నికల కార్యాశాల ( వర్క్ షాప్) వెల్దండ బిజెపి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంస్థాగత ఎన్నికల కన్వీనర్ మొగిలి దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ సంస్థ గతంగా పార్టీ బలపడినప్పుడే బూతులు విజయం దక్కుతుందని,రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎన్నం శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కురుమిద యాదగిరి, బాలస్వామి జంగయ్య యాదవ్, రాజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాసచారి, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...




**ఇల్లంతకుంట నవంబర్: 14 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక,జానపద నృత్య, నాటిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ నేటి కాలంలో పిల్లలకు సమస్యగా మారుతున్న సెల్ ఫోన్ వాడకం వాటి దుష్ప్రభావాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.బాలల దినోత్సవం చిన్నారులకు సురక్షితమైన,ఆరోగ్యకరమైన బాల్యం అందించే ప్రాముఖ్యతను,పిల్లల హక్కులను ప్రోత్సహించడం, వారి విద్య,శ్రేయస్సుకి పాటుపడటంతో పాటు, పోషకాహారం,ఇంట్లో సురక్షితమైన వాతావరణం అందించడం వంటి బాధ్యతలను గుర్తు చేస్తుందన్నారు.కాగా నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి,బాలకృష్ణ,ఘనీ,బిజూ, రాజేందర్,ఎబిన్,మహేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని %వా×జ% సిరిసిల్ల వారిచే ఘనసత్కారం



**గంభీరావుపేట నవంబర్ 14 మనవార్త ప్రతినిధి**
దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో నేడు నిర్వహించిన జాతీయ బాలల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ఎల్ఐసి ఇండియా సిరిసిల్ల బ్రాంచ్ వారు పాఠశాలకు విచ్చేసి,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత తాడూరి సంపత్ కుమార్ ని విద్యార్థులు మరియు పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జైకిషన్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో ఎదగడానికి ఉపాధ్యాయుల ఎంతో కృషి చేస్తారని వారిని ఆదర్శనంగా తీసుకొని ఉన్నత శికరాలను చేరుకోవాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో బ్రా0చ్ డెవలప్మెంట్ ఆఫీసర్.రమణ, సిబ్బంది ప్రణీత్, శ్రీకాంత్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నారాయణ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్



**రుద్రంగి, నవంబర్ 14. (మన వార్త ప్రతినిధి కంటి స్వామి)**
రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయినిలు గురువారం దీపాలు వెలిగించి ముందస్తు కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ కార్తిక మాసంలో ప్రతి ఒక్కరు భక్తి శ్రద్దలతో పౌర్ణమి రోజు పూజలు నిర్వహిస్తారని దానిని ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయినిలు పాఠశాల ఆవరణలోని తులసి చెట్టును పూలతో అలంకరించి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డీకే అరుణ పార్లమెంట్ సభ్యురాలిని పోలీస్ లు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య



**నవంబర్ 14 మన వార్త ప్రతినిధి**
మిడ్జిల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కోశాధికారి పాండు రంగా రెడ్డీ, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని కొడంగల్ అసెంబ్లీ పరిధిలోని లంగచర్ల గ్రమంలో కలెక్టర్ పై జరిగిన దాడిని ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఆ గ్రామనికి వెళ్తున్న పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ ని బీజేపీ నాయకులను పోలీస్ లు అడ్డుకోవడం ప్రభుత్వా అసమర్థతనానికి నిదర్శనం అని అన్నారు. ఈ రాష్ట్టన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో 144 సెక్షన్ ఉందని పోలీసులు చెప్పడం దుర్మార్గమైన చర్యగా ఖండిస్తున్నాము.అదే జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి సోదరుడైన తిరుపతి రెడ్డి కి 144 సెక్షన్ పెడితే వందల సంఖ్యలో ఏలాంటి పదవిలేని వ్యక్తికి కలెక్టర్లు రాజ మర్యాదలతో ఎలా ? తీసుకెళ్ళారు. 144 సెక్షన్ అమలులో ఉండగా వందల సంఖ్యలో తీసుకెళ్తున్న ఆ వ్యక్తికి రాజ మర్యాదలు చేస్తూ అనుమతి ఎలా ఇచ్చారని వారు మండిపడ్డారు.అదే పార్లమెంటు పరిధిలో డీకే అరుణమ్మ కలెక్టర్ పై జరిగినదాడిగురించితెలుసుకొనుటకు వెళ్తున్న క్రమంలో డీకే అరుణమ్మ గారిని పోలీస్ లు అడ్డుకోవడం హేయమైన చర్య ఖండిస్తున్నాము. పోలీసుల యొక్క ప్రవర్తన తీరును, మార్చుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఫుల్ టైమర్ బుడ్డన్న ,బిజెపి ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్,ఆంజనేయులు, విష్ణు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**రుద్రంగి, నవంబర్ 14: (మన వార్త ప్రతినిధి కంటే స్వామి)** రుద్రంగి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో స్వయం పరిపాలన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడం పలువురిని ఆకట్టుకుంది. చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించిన అనంతరం . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకుంటారన్నారు. బాల్యం నుండే కష్టపడి చదివితే పెద్దయ్యాకా ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ హరినాథ్రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



**-పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది..**
రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతులు వనజ – శ్రీనివాస్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా ఆలయ కమిటీ చైర్మన్ కొమురె మంజుల–శంకర్ దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ప్రధానార్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తుల విగ్రహాలను ఉంచి వారికి మంగళస్నానాలు,పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 5గంటల 05 నిమిషాలకు అశ్విని నక్షత్ర యుక్త గోధూళికా సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. రెండు గంటల పాటు కళ్యాణం వేడుకులు అత్యంత వైభవంగా సాగాయి. రుద్రంగి గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల నుండిభక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవంను కనులారా తిలకించి పరవశించిపోయారు. వచ్చిన భక్తులు స్వామివారికి కట్న కానుకలు, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వగ్రామంలో మా ఇంటి ఇలవేలపైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం లో పాల్గొనడం చాలా సంతోషకరమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రభుత్వ విప్ గా మొట్టమొదటిసారిగా స్వామివారి సేవలో పాల్గొనడం ఈ ప్రాంత ప్రజల ఇచ్చిన అవకాశం అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృప కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ దేవదేవుని వేడుకున్నానన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు..



**జమ్మికుంట, నవంబర్14 (మనవార్త )**
జమ్మికుంట పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జవహర్ లాల్ పుట్టినరోజు సందర్భంగా71వ అఖిలభారత సహకార సంఘాల వారోత్సవాలను సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏడు రంగుల సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. వ్యవసాయ సహకార సంఘాలు దేశంలోని మొత్తం వ్యవసాయ రుణ పంపిణీలో 36శాతం నిర్వహిస్తున్నాయని తెలిపారు. అవసరమైన వస్తువుల సేకరణ పంపిణీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. రైతులకు వంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, సొసటి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట నూతన కూరగాయల మార్కెట్ కు తరలి వెళ్ళాలని వ్యాపారస్తులకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు



**జమ్మికుంట, నవంబర్ 14 (మనవార్త )**
జమ్మికుంట నూతన కూరగాయల మార్కెట్ కు తరలి వెళ్ళాలని వ్యాపారస్తులకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. జమ్మికుంట గాంధీ చౌరస్తా సమీపంలో మున్సిపల్ స్థలంలో నిర్వహించిన కూరగాయల మార్కెట్ గదులు శిధిలావస్థకు చేరడంతో పాత వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో కోటీ నలభై లక్షల వ్యయంతో అన్ని సౌకర్యాలతో మార్కెట్ నిర్మించి, పాత కూరగాయల మార్కెట్ గదులను కూల్చివేశారు. అయినా కొత్త మార్కెట్ కు వెళ్లకుండా పాత కూరగాయల మార్కెట్ లో నే కూరగాయల వ్యాపారులు క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీనితో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాత కూరగాయల మార్కెట్ ను సందర్శించి నూతన కూరగాయల మార్కెట్ కు వెళ్లాలని వ్యాపారస్తులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.బైట్.కమిషనర్ మహమ్మద్ అయాజ్.

## జగిత్యాలలో నేడు డయాల్ యూవర్ డీ ఎం కార్యక్రమం...




**-సద్వినియోగం చేసుకోవాలన్న డిపో మేనేజర్ జి. సునీత...**

**జగిత్యాల, నవంబర్ 14, (మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల నేడు మధ్యాహ్నం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు డైలీ యువర్ డి ఎం అనే కార్యక్రమం కలదని, ఎవరైనా ప్రత్యక్షంగా డిపో మేనేజర్ తో మాట్లాడి వారికి డిపో తరఫు నుంచి కావాల్సిన అవకాశాలను అలాగే ఏమైనా మార్పులు చేర్పులు గురించి లేదా, అభివృద్ధి గురించి ఇబ్బందికర పరిస్థితుల గురించి వారి అభిప్రాయాన్ని తెలుపవచ్చునని డిపో మేనేజర్ జి. సునీత తెలిపారు.దానికోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959225925 పొందుపరుస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.